
# సుబ్బారావు కథా-కమామిషూ

- డాక్టర్ ద్వా.నా.శాస్త్రి



స్కూటరు ఆగిన చప్పుడు వినబడినా సుబ్బలక్ష్మి పక్క మీంచి లేవలేదు. మూడోసారి కాలింగ్‌బెల్ గోల పెట్టాక విసుక్కుంటూ లేచి వెళ్ళి తలుపు తీసింది.

''అదేవిటే, ఇప్పుడు నిద్రపోతున్నావా?'' అడిగాడు సుబ్బారావు

''లేదు'' సుబ్బలక్ష్మి మొహం తిప్పేసుకుంది.

''కళ్ళెర్రబడ్డాయి, వంట్లో బాగుండలేదా?''

''నాకెలా వుంటే మీకేం?''

సుబ్బారావుకి తెలుసు - ఇలాంటప్పుడు అతిగా మాట్లాడితే సుబ్బలక్ష్మి ముందు ఓడిపోవాల్సి వస్తుందని. బయటెంత లెక్చరర్‌గా పేరున్నా, సుబ్బలక్ష్మి ముందు తన ఉపన్యాసం పనిచెయ్యదని కాపరానికి వచ్చిన మూడో రోజే అర్థమైపోయింది. తనెంత చెయ్యి తిరిగిన రచయితయినా ఆమె ప్రశ్నలకి సూటిగా సమాధానం ఇవ్వలేక అప్పుడప్పుడు కంగు తింటూ వుంటాడు.

తాను చేసే ప్రతి రచన వెనకా సుబ్బలక్ష్మి హస్తం (ఫెయిర్ చెయ్యడం లోనో, పేరు పెట్టడం లోనో, ముగింపులోనో, బాగుందని మారు పేర్లతో ఉత్తరాలు రాయడంలోనో) ఉందని ఓ అభినందన సభలో ఒప్పేసుకున్న సంగతి వాళ్ళావిడకి తెలిసిపోయింది. ఆవేళ్టి నుంచి ఆవిడ అతగాడ్ని కొంగులో ముడెయ్యకపోయినా కను సన్నల్లోనే పైపైకి ఎదగమని ప్రోత్సహించింది.

మొదటిసారి భర్తని క్లోజప్‌లో చూసినప్పుడే సుబ్బలక్ష్మి చెప్పేసింది - సరదాకి కూడా 'కట్‌జోకర్' ఆడకూడదనీ, ఆడపిల్లలకి ట్యూషన్లు చెప్పకూడదనీ, ఇంటికి వచ్చిన పరాయి ఆడవాళ్ళతో సీరియస్‌గా, ముభావంగా వుండాలనీ. అవసరం కొద్దీ అప్పట్లో 'అలాగే' అన్న సుబ్బారావు, తర్వాత ఆ హామీ సంగతే మర్చిపోయాడు. అందుకే పాపం సుబ్బలక్ష్మి కళ్ళు అప్పుడప్పుడు ఎర్రబడుతుంటాయి.

''ఇప్పుడు టైం ఎంతయిందో...''

చొక్కా హేంగర్‌కి తగిలిస్తూన్న సుబ్బారావు వాచీ కేసి చూడకుండానే ''ఆ వేణుగాడు చంపుకు తినేశాడనుకో. హోటల్లో కూర్చోబెట్టి ఒకటే సుత్తి. వాడు కక్కిందంతా కాయితాల మీద కెక్కించి కథల పోటీకి పంపమంటాడు. ప్రైజు వచ్చి తీరుతుందంటాడు. అందులో సగం వాటా తనకిచ్చెయ్యమంటాడు. వాడ్ని వదిలించుకుని వచ్చేసరికి తాతలు దిగివచ్చారనుకో''

''నేనడిగింది టైం గురించి...''

''నిజం లక్ష్మీ! వాడు చెప్పిందంతా కాగితాల మీద పోస్తే మరో కథాసరిత్సాగరమో, రామాయణ విషవృక్షమో అయిపోతుంది. నువ్వొక ఏడాదిపాటు నిద్రాహారాలు మానేసి ఫెయిర్ చేసినా అదవదు సరికదా, మనిద్దరం విశాఖపట్నం అప్‌లాండ్స్‌కి వెళ్లాల్సి వస్తుంది - ఏమనుకున్నావ్'' అంటూ నవ్వబోతుంటే

''వేణు మీకు కనిపించారా?''

''అబ్బా - చెప్పేదంతా విని కూడా ఇలా... అందుకే గదా లేటయింది. అయిదింటికి పట్టుకున్న మనిషి పదవుతున్నా వదల్లేదు, వెధవ! మధ్యలో మూడు టీలూ - ఆరు అనాసిన్‌లూ''.



'వేణు మీ కోసం ఇక్కడికి వచ్చారు'?

''వ్వా..చ్చా..డా? ఇక్కడికి వచ్చాడా?'' సుబ్బారావు వొళ్లు వణ్లబడిపోతోంది. సుబ్బలక్ష్మి వొళ్లు మండిపోతోంది.

''ఏం, రాకూడదా?''

''ఆహా... ఎప్పుడొచ్చాడా? అని'' సుబ్బారావు మూగాడు.

''కాలేజీ వదలగానే వచ్చారు. వాళ్ళావిడ ఎంచక్కా సినిమాకి వెడుతూ వచ్చారు. మీ ఆయన ఇవ్వాళ సెలవు పెట్టారా? అని అడిగారు. చతుర్ముఖ పారాయణం ఎక్కడేశారబ్బా అని ఆశ్చర్యపోయారు. కొత్త సినిమా వచ్చింది - మీరూ వస్తారేమో అనుకున్నాం అని చెప్పి రిక్షా ఎక్కి వెళ్ళిపోయారు. పోన్లెండి గానీ - ఇవ్వాళెంత పోయిందండీ''

సుబ్బారావు ఏం చెప్తాడు? ఒక్కసారి ఫ్రీజింగ్ పాయింట్‌కి వచ్చేసాడు. వేణు గుర్తుకు రాగానే మళ్ళీ బాయిలవడం ప్రారంభించాడు. -

''ఈడియట్, కొంప మునిగిపోయినట్టు ఇవ్వాళ కూడా వాడు నా కొంపకే తగలడాలా? తగలడెనుపో - సతీ సమేతంగా ఎల రావలె వచ్చెబో - నా లీవును గురించి వాడేల ప్రేలవలె! అక్కడికి తనే పెద్ద సతీవ్రతుడ్ని అని చాటుకోవాలని - నన్ను నా పెళ్ళాం ముందు వెధవని చేస్తాడా? రాస్కెల్. వాడ్ని రేపు రఫ్ ఆడించాల్సిందే. అదీ వాడింట్లో - వాడి పెళ్ళాం ముందే. దెబ్బతో దిగొస్తాడు - స్టుపిడ్'' చివరిమాట పైకి అనేశాడు.

''బాత్రూంలో చన్నీళ్లు పెట్టాను. స్నానం చేసి రండి, వడ్డిస్తాను'' - సుబ్బలక్ష్మి ఉత్తరంవైపు నడిచింది.

''ఈ వడ్డన చాలు'' అనుకుంటూ సుబ్బారావు దక్షిణంవైపు జారుకున్నాడు.

బాత్రూం లోంచి టర్కీ టవర్‌లో తడిసీ తడవని ఆరడుగుల నిండు విగ్రహం రావటం చూసింది సుబ్బలక్ష్మి. ''ఈయన కంతుడో, వసంతుడో - దారి తప్పి వచ్చాడు'' అనుకుంది. ''ఈయన సుందరాంగుడే'' - సుబ్బలక్ష్మి అంతర్వాణి గొణిగింది. 'నోర్మూయ్' - వరిగిపోయిన మనస్సు కస్సుమంది. ఆ అందమే నా కొంప ముంచుతోంది. అందంగా ఎన్ని అబద్ధాలయినా చెప్పగలరు, రాయగలరు. ఇంత అందమైన వాడిని పెళ్ళి చేసుకోవటం నాదే బుద్ధి తక్కువ. 'తిరక్క మగాడు చెడిపోతాడు' అంతర్వాణి రెట్టించింది. 'అది పాత కాలంలో - అయినా నీకు తెలీదు - నువ్వూరుకో' - దాన్నో మొట్టికాయ వేసింది సుబ్బలక్ష్మి.

తను కాపరానికొచ్చిన కొత్తలో ఎదిరింటి మాణిక్యాంబ పనిగట్టుకు వచ్చి మరీ చెప్పింది - 'మీరు రాని క్రితం మీవారికి ఎన్ని ట్యూషన్లో! రాత్రీ, పగలూ ఊపిరి పీల్చుకోవడానికి ఖాళీ లేక అవస్థ పడేవారు. చెప్తే నమ్మరు కాని - మీరున్న వాటా ఎప్పుడు చూసినా ఆడ పెళ్ళివారిల్లులా కలకలలాడిపోయేది' అని.

''ఇది నిజమేనా?'' అని ఆయన్ని నిలదీసి అడిగినప్పుడు సుబ్బారావు ఓ వికటాట్ట హాసం చేసి -

''ఆ మాణిక్యాంబ మొగుడు ఒట్టి తెలుగు లెక్చరరు. వాడికి జీతం రాళ్లే గతి. ఎదురిస్తానన్నా ట్యూషన్లకి ఎవ్వరూ రారు. పైగా ఆ మధ్య కొందరు నాచేత తెలుగు పాఠాలు కూడా చెప్పించుకున్నారులే! అదీ - ఆవిడగారి దుర్గ - జెలసీ - ఈర్ష్య - డోంట్ బిలీవ్ హెర్'' - అని మళ్ళీ నవ్వొకటి వదిలారు. ఎందుకైనా మంచిదని ఆడపిల్లలు ట్యూషన్‌కి రాకుండా కట్టుదిట్టం చేసింది. ఏ ఆడపురుగూ ఆయన్ని కుట్టకుండా వెయ్యి కళ్ళతో కాపలా కాస్తూ వస్తోంది.

★ ★ ★

''హలో డార్లింగ్... మీ శ్రీవారెంత గొప్పవారో తెలిసిందా?'' అంటూ సుబ్బారావు సన్మానంలో వచ్చిన శాలువా, మెమెంటోలు చూపించాడు.

''ఈ శాలువా, మెమెంటోలు ఎంతుంటాయండీ''

''అలా అంటేనే, నాకు చిరాకు. వాటి విలువ మనకెందుకు? ఏమిచ్చారు? ఎంత పెట్టి ఇచ్చారు? అన్నది కాదు కావాల్సింది. సన్మానం చేసిన వారి హృదయం.

''సన్మానం అంత బాగా జరిగిందాండీ''

''నిన్ను రమ్మంటే రావు. నేనెంత తక్కువ చెప్పినా 'డబ్బా' అంటావు. అది సన్మానమా? పెళ్ళిలా జరిగింది. యాభై సంఘాల వాళ్లు పూలమాలలతో ముంచెత్తేశారు. నా కథల గొప్పదనం గురించి ఎంత బాగా మాట్లాడారనుకున్నావు. నిజంగా అదొక గొప్ప థ్రిల్.

ఆఫ్‌కోర్స్ - ఈ ... కి సగం కారణం నువ్వే అనుకో



లక్ష్మీ'' - కౌగిలించుకోబోయాడు.

''స్టాప్, స్టాప్ - అంత 'బాగా' జరి ందన్న మాట. అవునండీ - మొత్తం ఎంతయిందంటారు ...భకి''

''ఏమో, నాకేం తెలుసు - ఆ కళా స ...తి వారిని నేను అడుగుతానా? ఎంత ఖర్చుయితే ఏం - ... గొప్పదనాన్ని గుర్తించారు. రేపు పత్రికల్లో మన ...ర్త ఫోటోలతో పడుతుంది చూడు?'' అంటూ ఒక ...ండ సుబ్బలక్ష్మి మెడలో వెయ్యబోయాడు.

''ఈ దండ విశ్వేశ్వరరావు గా... కి వెయ్యండి'' వెటకారంగా అంది సుబ్బలక్ష్మి.

''విశ్వేశ్వ...ర..రావు..గారికా?''

''సావిత్రమ్మగారు మధ్యాహ్నం మన ...టికి వచ్చారు''

''ఆవిడెవరమ్మా?''

''విశ్వేశ్వరరావుగారి బెస్ట్ హాఫ్ అన్న ...ట''

''వస్తే రానీ...''

''ఆవిడవల్ల తెలిసింది... మీ ...మ్మాన సభకి ఓ అయిదువేలు అయివుంటుందని''

''ఆవిడ ఆ కళాసమితిలో సభ్యురా...?''

''కాదు''

''వాళ్ళాయన ఆ సంస్థకి పో...సలేమో... అది మనకెందుకు గానీ - ఈ సన్మాన పత్ర... చదువు... ఎంత బాగా రాశారో''

''అవును... మీరెంత బాగా రాయ... వారో..''

''అదే వుంది.. నీ దగ్గర... నా ...గొప్పదనం చూసి ఆనందించాలి గానీ ఇలా...''

''వడ్డీ లేకుండా ఇచ్చినా గానీ ... విశ్వేశ్వరరావుగారి అయిదు వేలూ ఎలా తీరుస్తారండీ.. ...వచ్చే సంవత్సరం మరో పదివేలు తీసుకుని ...ళ్ళీ సన్మానం చేయించుకుంటారా?..''

''ఇది మామూలే లక్ష్మీ.. ప...టీకి అవసరం.. నేనింకా తక్కువ పెట్టాను... ఓ ...ంవత్సరం కథల రెమ్యూనరేషన్ గదా! అంతే.. టేకిట్ ...ఈజీ... ఇంతకీ ఈ సన్మాన పత్రం ఫోటో ఎక్కడ పెడితే ...గుంటుందోయ్'' - నవ్వు తెచ్చుకున్నాడు సుబ్బారావు.

''నా నెత్తి మీద పెట్టండి... '' ...బ్బలక్ష్మి కళ్ళు మళ్లీ ఎర్రబడ్డాయి.

''ఈ ఆడవాళ్ళ వల్ల గు... ...రట్టవుతోంది. విశ్వేశ్వరరావుగారి దగ్గర డబ్బు తీ... కున్నప్పుడు ఆవిడ అక్క...లేదే? ఆయన హెన్ పెక్డ్ అన్నమాట. భార్యతో చెప్పే...డన్న మాట! అందరూ మనలాగా ఉంటారా'' అను...ంటూ సుబ్బలక్ష్మి కొంగు పట్టుకుని లోప...కెళ్ళాడు.

★★★

## కోరిక

వది హత్యలు చేసిన హంతకుణ్ణి ఉరితీస్తున్నారు.

''నీ చివరి కోరిక ఏమైనా వుంటే చెప్పవోయ్. తీరుస్తాం''

''మిషన్‌గన్ ఓసారి నా చేతికి చ్చి మీరంతా అటువైపు తిరిగి నిలబడితే చూడాలని వుందండీ''

— ఆర్. ప్రసాద్‌వర్మ (చిత్తూరు)

★ ★ ★

## పెళ్లికి ముందు

''నా ఫ్రెండ్ సురేష్‌ని చూస్తే నీకేమనిపిస్తుంది రాణీ?'' భార్యనడిగాడు రాజా.

''మన పెళ్లికి ముందే కన్పించు ంటే ఎంత బాగుండేదో?'' అని చెప్పింది భార్య.

— అండె అనిత (చిత్తూరు)

''ఏమోయ్... ఈ కథకి పేరు చెప్పమంటే చెప్పవే?''

''ఏమోనండీ - మీ కథ నేను వినలేదు'' మంచం మీద పడుకున్న సుబ్బలక్ష్మి బదులు చెప్పింది.


''ఇందాకటి నుంచి చెప్పిన కథ వినలేదా'' విసుక్కున్నాడు సుబ్బారావు.

''వినలేదు - నా మనసు ఎక్కడో తిరుగుతోంది - నన్ను ఎక్కడెక్కడికో తీసుకుపోతోంది... నాకేమీ చెప్పొద్దు... నన్ను ప్రశాంతంగా నిద్రపోనివ్వండి'' అంటూ ఏదో పుస్తకాన్ని తలగడ కింద పెట్టుకుని పడుకుంది.

సుబ్బారావు మెదడు మొద్దుబారింది. సుబ్బలక్ష్మి ఇలా అవటం ఎప్పుడూ చూడలేదు. పాత సినిమాలో హీరోయిన్‌లా ఉన్న సుబ్బలక్ష్మి అంతుపట్టడం లేదు. ''మనసు బాగుండక పోవడం ఏమిటి? ఇవ్వాళ నేనేమీ అనలేదే? వంకాయ కూర మాడినా గానీ నేనేమీ కోప్పడలేదే? నా చొక్కా గుండి తెగింది కుట్టవే అన్నా - కుట్టలేదు. అయినా ఊరుకున్నానే? పక్కింటి వాళ్ల రాధతో కూడా నేనేమీ మాట్లాడలేదే?'' అనుకుంటున్న సుబ్బారావు చూపు తలగడ కింద పెట్టిన పుస్తకం మీదకి మళ్లింది. మెల్లగా ఆ పుస్తకం తీశాడు. అదులో వున్న ఉత్తరం తీసాడు - ప్రియాతి ప్రియమైన సుబ్బుకి... అంతే సుబ్బారావుకి చెమటలు పోశాయి. టేబులు దగ్గరికి వెళ్ళి కూర్చున్నాడు. టేబుల్ లైటు వెలుగులో గుండె రాయి చేసుకుని చదివాడు -

''నీ అందం అడివి కాచిన వెన్నెల అవుతోందని నాకు తెలుసు. నీ మొగుడికి రచనల పిచ్చి. సన్మానాల పిచ్చి. అబద్ధాల పిచ్చి. నీతో తప్ప ఇతర ఆడవాళ్లతో ఎంత బాగా మాట్లాడతాడో! గంటల తరబడి బాతాఖానీ వేస్తాడు. ఇంటికి వస్తే కాగితాలు ముందేసుకుని కూర్చుంటాడు. తను నిద్రపోడు. నిన్ను నిద్రపోనివ్వడు. అర్ధరాత్రి అవుతుంది. కథ ముగుస్తుంది - అచ్చట ముచ్చటా ఉండదు. పెళ్ళయి మూడేళ్ళయినా పిల్లలు పుట్టలేదు. కాదు పుట్టరు అనే అపప్రథ వస్తుంది. నా మాట విను - సుబ్బూ! మనిద్దరం కాలేజీలో ఎంత సరదాగా తిరిగేవాళ్ళం. ఏవీ ఆ రోజులు? నువ్వేమీ దిగులు పడొద్దు. నీకు నేనున్నాను. నాకు నువ్వు కావాలి. నీకు సుఖం కావాలి. మీ వారిని ఇతర చోట్ల సాహిత్య సభలు ఏర్పాటు చేసి పంపిస్తాను. మనం అప్పుడే ఖుషీ ఖుషీగా... రేపు సాయంకాలం నాలుగు గంటల దాకా టైమిచ్చాను...






## గురుభక్తి

మాయాబజార్ సాంఘిక చిత్రంలో ఓ పాట సన్నివేశంలో మోహన్‌బాబు కనిపిస్తాడు. కథకు ఎటువంటి సంబంధం లేకపోయినా పదిపాటల్లో ఒక పాటలో మోహన్‌బాబు కనిపించడానికి కారణం కేవలం గురువుగారు దాసరి చిత్రం కావడమే! అంటున్నాడు మోహన్‌బాబు. నిజంగా మోహన్‌బాబు గురుభక్తి ప్రశంస నీయం. కానీ మాసే ప్రేక్షకుడికే ఇబ్బంది.

-కృష్ణాజీ



చూసుకో. సువర్ణావకాశం... త్వరలో నువ్వు తల్లివి కావాలని కోరుకుంటూ..."

నీ

"వైట్‌మ్యాన్"

ఆ ఉత్తరం మళ్లీ ఆ పుస్తకంలో జాగ్రత్తగా పెట్టాడు. 'వాలియమ్' వేసుకుని పడుకున్నాడు.

★ ★ ★

"ఏవండీ... ఏవిటింకా స్నానం చెయ్యలేదు. కాలేజీకి వెళ్ళరా?"

'ఎంత నంగనాచి. ఆ ఉత్తరం సంగతి చెప్పదే? కొంపదీసి ఒక నిర్ణయానికి రాలేదు గదా' సుబ్బారావు తల్లడిల్లిపోతున్నాడు.

"ఇవ్వాళ సెలవు పెట్టాను"

"ఎందుకో..."

"అన్నీ నీతో చెప్పాలా" అందామనుకున్నాడు. ఉత్తరం గుర్తుకు వచ్చింది.

"నా మనసు బాగుండలేదు".

"ఏమిటోనండీ - రాత్రి నా మనసు బాగుండలేదు. ఇప్పుడు మీ మనసు. ఒక్కోసారి మనం తీసుకునే నిర్ణయాల వల్ల మనసు కుదుట పడుతుంది గదండీ" పక్కన కుర్చుని జుట్టులోంచి వేళ్ళు పోనిస్తూ అంది.

'తన కథ కంచికి వెళ్తుందా' అని ఆందోళన పడసాగాడు.

కాలింగ్ బెల్ మోగటంతో సుబ్బలక్ష్మి వెళ్లి తలుపు తీసింది.

"సుబ్బారావు గారున్నారా అండీ"

"ఆ.. రండి" అని చెప్పి లోపలికి వెళ్లింది.

"నమస్కారమండీ, సుబ్బారావుగారూ"

తెల్ల ప్యాంటు, తెల్ల చొక్కా వేసుకున్నాడు. ఇతనే వైట్‌మ్యాన్ అయి వుండొచ్చు.

"కూర్చోండి. ఏమిటీ, చెప్పండి"

"నేను 'విశాలభూమి' సబ్ ఎడిటర్‌ని సార్. మా ఎడిటర్‌గారికి మీ కథలంటే ఇష్టమండీ. మా పత్రికలో మీ కథల్ని సీరియల్‌గా ప్రతివారం వెయ్యాలనుకుంటున్నాం. ఇదొక ఎక్స్‌పెరిమెంట్ సార్. మీకు రెమ్యునరేషన్ బాగానే వుంటుంది. దయవుంచి మీ అంగీకారం తెలియజేస్తే - వచ్చే వారం నుంచే ప్రారంభిస్తాం"

"ప్రతి వారం - నా కథ వేస్తారా?"

"అవున్సార్... కాదనకండి"

ఇది ఖచ్చితంగా ఆ వైట్‌మ్యాన్ పనే అయివుంటుంది.

"సారీ - నా ఆరోగ్య పరిస్థితి బాగుండలేదు. ఇప్పుడు నేను కథలు రాయను"

"అదేవిటండోయ్. కథలు రాయను అంటున్నారు. మీరు మీరేనా అవి? పాపం వాళ్లు ఇంటికి వచ్చి అడుగుతుంటేనూ..." కాఫీ టేబులు మీద పెడుతూ అని వెళ్ళిపోయింది సుబ్బలక్ష్మి.

"దీంట్లో సుబ్బలక్ష్మి హస్తం కూడా వుండి వుంటుంది" అనుకుని

"నేను చెప్తే కథలు రాయను - మీరిక వెళ్లొచ్చు" అని అరిచాడు.

మధ్యాహ్నం సుబ్బలక్ష్మి భోంచేసి పడుకుంది. సుబ్బారావు ఆ ఉత్తరం మళ్లీ చదువుకున్నాడు. సుబ్బలక్ష్మి తనకు దక్కకుండా పోతుందా అని బెంగెట్టుకున్నాడు.



## పొదుపు

"నేను పొదుపు కార్యక్రమం చేపట్టాను. అందులో భాగంగా మావారి సిగరెట్లు బంద్, స్కూటర్ నడపడం బంద్, సినిమాలు చూడడం బంద్" హుషారుగా చెప్పింది శాంతం.

"ఇంతకీ ఈ పొదుపుచేసిన డబ్బుతో ఏం చెయ్యాలనుకుంటున్నావు" అడిగింది కనకం.

"నేను చీరలు, నగలు కొనుక్కుందామనుకుంటున్నా"

— బొమ్మెన శ్రీనివాసరావు
(హైదరాబాద్)

"సుబ్బారావుగారు వున్నారా సార్"

"ఆ. నేనే - రండి. కూర్చోండి"

'ఇతను తెల్లగా అందంగా వున్నాడు. మా ఆవిడ క్లాస్‌మేట్ అయి వుంటాడు - వైట్‌మ్యాన్ కావచ్చు' అనుకున్నాడు.

"మాది నెల్లూరు సార్. మా సాహితీ సంస్థ తరపున మీకు ఘన సన్మానం చెయ్యాలనుకున్నాం. మాతో పాటే కావలిలో కూడా మరో సంస్థవారు సభ ఏర్పాటు చేస్తున్నారు. మీ కథల్ని అభిమానించే పాఠకులు చాలామంది వున్నారు. నాలుగు రోజులపాటు మాతో కలిసి వుంటే మా అదృష్టం సార్. మీకు ఏ తేదీలు వీలుగా వుంటాయో చెప్పండి సార్".

"వీడు తప్పకుండా వైట్ మ్యానే. సందేహం లేదు. పైగా నాలుగు రోజులట" - సుబ్బారావు గుండె లబ్-డబ్ మని కొట్టుకుంటోంది.

"మా కాలేజీలో పరీక్షలు జరుగుతున్నాయి. నెలరోజుల దాకా నాకు ఖాళీ లేదు" చక్కగా అబద్ధమాడాడు.

"పోనీ - వచ్చే నెలలో వీలవుతుందాండీ"

'ఎలాగైనా నా చేత ఒప్పించాలనుకుంటున్నాడు - నేను లొంగను'.

"అసలు - ఈ సన్మాన సభలూ అవీ నాకు గిట్టవండీ. రానంటే రాను - మీరు వెళ్లొచ్చు" అని చరచరా లోపలికి వెళ్లిపోయాడు సుబ్బారావు.

"ఏమిటండీ... అంత కోపంగా వున్నారు" ముక్కు పట్టుకుంటూ అంది సుబ్బలక్ష్మి.

"సన్మానం చేస్తారట - నెల్లూరులో - కావలిలో రమ్మంటున్నారు"

"మరింకేవండీ - వాళ్ళు డబ్బెట్టి సన్మానాలు చేస్తే వెళ్ళొచ్చు కదండీ"

- "సుబ్బలక్ష్మీ నాకిక సన్మానాలూ సభలూ వద్దు. కథలు రాయనుగాక రాయను" అంటూ సుబ్బలక్ష్మిని మంచం మీదకి ఎత్తికెళ్ళాడు.

"ఈ వైరాగ్యం ఎన్నాళ్ళో... చాల్లెండి"


"ఎన్నాళ్లో కాదు - ఎప్పుడూనూ... " అని సుబ్బలక్ష్మిని కౌగిలించుకున్నాడు.


"ఛీ.. పాడు.. పగలు కదా"

"ఇంకొక తొమ్మిది నెలలకి నువ్వు తల్లివి కావాలి... అంతే" అని సుబ్బారావు సుబ్బలక్ష్మిని మళ్లీ మాట్లాడనివ్వలేదు.

'వైట్‌మ్యాన్' సలహా ఇచ్చి ఉత్తరం రాసిన పవిత్రమ్మగార్కీ, సబ్ ఎడిటర్‌గా, సన్మానాలు చేసేవాడిగా మనుషుల్ని ఏర్పాటు చేసిన వేణుగారికీ సుబ్బలక్ష్మి మనసులోనే కృతజ్ఞతలు తెల్పింది.

✱





## 'కోరిక'

'ప్రతి మగాడూ ఆడదానితో కులకాలనుకుంటాడు. మరి ఆడదానికీ ఇష్టాయిష్టాలుంటాయి. అందరితోనూ కాకపోయినా తన మనస్సుకు నచ్చినవాడితో అచ్చికబుచ్చికలాడుకోవాలనుకుంటుంది' అంటుంది మమతా కులకర్ణి. కానీ తన మనస్సులో ఎంతమంది మగాళ్లున్నారో మాత్రం బయట పెట్టడంలేదు.

—కృష్ణవేణి

